సాక్షి 24/7

కర్నూలు

గురువారం 24-8-2017





ఓటమి భయంతోనే దాడులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గౌరు దంపతులు

- పోలింగ్ రోజు టీడీపీ నేతల తీరుపై గౌరు దంపతుల ఆగ్రహం
- ఓటర్లను భయాందోళనకు గురి చేశారని ఆరోపణ

పాణ్యం: ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు పోలింగ్ రోజు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారని పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గౌరు చరిత ఆరోపించారు. పోలింగ్ రోజున ఇతర జిల్లాల నుంచి బోగస్ ఓటర్లను రప్పించారని మండిపడ్డారు. పాణ్యం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు కోడ్‌ను లెక్కచేయకుండా పక్క జిల్లాల నుంచి డబ్బులు పంచుతూ, దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. ప్రశాంత ఓటింగ్‌కు అవకాశం లేకుండా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. పక్క జిల్లాల నుంచి బోగస్ ఓటర్లను రప్పించడమే కాకుండా వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులపై దాడులకు దిగడం వారి అరాచకానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యేలు నంబర్ ప్లేట్ లేని వాహనాల్లో తిరిగి ఓటర్లకు డబ్బులు పంచుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. అధికార పార్టీ తీరుపై ప్రజలు విసిగిపోయారని, ఓటుతో తగిన తీర్పు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కౌలూరు సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, అమరసింహారెడ్డి, సుబ్బయ్య, హనుమంతు, తిరుపతిరెడ్డి, హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియ పరిశీలన

లైవ్‌లో చూస్తూ సిబ్బందికి ఆదేశాలిచ్చిన కలెక్టర్





లైవ్ వెబ్ క్యాస్టింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, (ఇన్‌సెట్) పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ, అధికారులు

కర్నూలు(అగ్రికల్చర్): ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ సత్యనారాయణ లైవ్‌లో పరిశీలిస్తూ ప్రిసైడింగ్ అధికారులను ఎప్పటికప్పుడు అలర్ట్ చేశారు. ' మీ కేంద్రంలో లైన్ ఎక్కువగా ఉంది.. పోలింగ్ ఎందుకంత స్లో అవుతోంది... ప్రక్రియను వేగవంతం చేయండి' అంటూ పీఓలకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చారు. నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్‌ను లైవ్ వెబ్ క్యాస్టింగ్ ద్వారా పరిశీలించేందుకు కలెక్టరేట్ మీటింగ్ హాలులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీంతో బుధవారం కలెక్టర్ సత్యనారాయణ పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు పీఓ, సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ అదేశాలు ఇచ్చారు. ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతంపై ఆరా తీశారు. జేసీ-2 రామస్వామి, డీఆర్‌ఓ గంగాధర్‌గౌడు, సీపీఓ ఆనంద్‌నాయక్, కర్నూలు ఆర్‌డీఓ హుసేన్‌సాహెబ్, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, శశీదేవీ, డ్వామా పీడీ పుల్లారెడ్డి తదితరులు లైవ్ వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు.

పోలింగ్ ప్రశాంతం

నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలింగ్ పూర్తయిందన్నారు. ఓటింగ్ శాతం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రశాంత వాతావరణం కల్పించడం వల్లనే ఇదంతా సాధ్యపడిందన్నారు. ఇందుకు కారణమైన అన్ని శాఖల అధికారులను ఆయన అభినందించారు.

శిల్పా విజయం ఖాయం: ఎమ్మెల్యే జయరాం



చిప్పగిరి: నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి 20వేల మెజార్టీతో గెలవడం ఖాయమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార టీడీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా శిల్పా విజయాన్ని అడ్డుకోలేరన్నారు. నంద్యాల ఓటర్లు శిల్పాకు అండగా ఉన్నారన్నారు. టీడీపీ కుటిల రాజకీయాలకు ఓటుతో బుద్ధి చెప్పారని తెలిపారు.

వేతనాల కోసం పీఓల ఆందోళన


ఆర్‌ఓతో మాట్లాడేందుకు నిరీక్షిస్తున్న రిలీవర్ పీఓలు

నూనెపల్లె: ఉప ఎన్నికల పోలింగ్ విధులకు వచ్చిన తమకు వేతనాలు చెల్లించాలని కోరుతూ ప్రిసైడింగ్ అధికారులు ధర్నా చేపట్టారు. నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ విధులకు ఆదోని, కర్నూలు డివిజన్లకు చెందిన అధికారులను నియమించారు. 255 పోలింగ్ స్టేషన్లకు 255 మంది పీఓలను నియమించారు. వీరికి రిలీవర్స్‌గా ఉండేందుకు మరో 25 మందిని ఏర్పాటు చేశారు. ఈ రిలీవర్స్‌కు విధులు కేటాయించకపోగా పోలింగ్‌లో పాల్గొనే అధికారులకు చెల్లించాల్సి గౌరవ వేతనం(రూ. 1400) ఇవ్వకుండా ఉదయం 11 గంటల వరకు కార్యాలయం వద్ద ఉంచుకున్నారు. దీంతో వీరంతా విసుగు చెంది ఆందోళనకు దిగారు. విధుల్లోకైనా పంపండి లేదా వేతమైనా ఇవ్వండి అని కోరుతూ రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌ను కోరారు. ఇందుకు స్పందించిన ఆర్‌ఓ నగదు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఎల్లార్తి దర్గాల నిర్వహణకు టెండర్

– రూ.25.51 లక్షలకు వేలం


ఎల్లార్తి షాషావలి దర్గా

హొళగుంద: ఎల్లార్తి షేక్‌షా వలి, షాషావలి దర్గాల నిర్వహణ హక్కులను తెలంగాణ రాష్ట్రం నిజమాబాద్ జిల్లాకు చెందిన ఇజాజ్‌ఖాన్ రూ.25.51 లక్షలకు దక్కించుకున్నాడు. దర్గాల నిర్వహణ హక్కులకు సంబంధించిన వేలం పాటలను ప్రతి మూడు నెలలకోసారి హైదరాబాద్ నాంపల్లి వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో నిర్వహిస్తారు. గత టెండర్‌దారుని గడువు సెప్టెంబర్ 3తో ముగుస్తున్నందునా బుధవారం నిర్వహించిన టెండర్లలో ఆరుగురు పోటీ పడ్డారు. ఇజాజ్ ఖాన్ అత్యధికంగా కోడ్ చేసి టెండర్‌ను దక్కించుకున్నాడు. అయితే గత టెండర్‌తో పోల్చితే ఈ విడత దర్గాకు రూ. 10 లక్షల వరకు ఆదాయం తగ్గింది.

అధిక ధరలకు అమ్మితే చర్యలు

– ఆర్టీసీ బస్టాండ్‌లోని దుకాణదారులకు ఈడీ హెచ్చరిక

కర్నూలు (రాజ్‌విహార్): ఆర్టీసీ బస్టాండ్‌లోని దుకాణాల్లో వస్తువులు, తిను బండారాల విక్రయాల్లో నిర్ణీత ధరలకు మించి వసూలు చేస్తే చర్యలు తప్పవని సంస్థ కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు హెచ్చరించారు. బుధవారం ఉదయం కర్నూలు వచ్చిన ఆయన స్థానిక అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం కొత్త బస్టాండ్‌ను తనిఖీ చేసి సౌకర్యాలు, వసతుల గురించి ఆరా తీశారు. ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. బస్టాండ్‌లోని షాపుల నిర్వాహకులతో మాట్లాడారు. నిర్ణీత ధరలకే వస్తువులను ప్రయాణికులకు విక్రయించాలని సూచించారు. నిబంధనల మేరకు దుకాణం బయట ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. ఆ ధరలకే వస్తువులను విక్రయించాలని సూచించారు. ధర పట్టిక ప్రదర్శనకు పెట్టకున్నా, ఎమ్మార్పీకి మించి ధరలు వసూలు చేసినా దుకాణదారులపై రూ. 5వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈడీ వెంట ఇన్‌చార్జ్ ఆర్‌ఎం శ్రీనివాసులు, బస్‌స్టేషన్ అసిస్టెంట్ మేనేజరు ప్రవీణ్ తదితరులున్నారు.

సాక్షి 24|7

కర్నూలు

గురువారం 24-8-2017

- నంద్యాల నియోజకవర్గంలో భారీగా పోలింగ్
- ఎన్నడూ లేని విధంగా 79.20 శాతం నమోదు
- ప్రలోభాలు, అధికార దర్పం ప్రదర్శించిన టీడీపీ నేతలు
- టీడీపీ నేతల ఎత్తులను ఓటుతో చిత్తు చేసిన ప్రజలు



ఓటు వేస్తున్న శిల్పా మోహన్ రెడ్డి

ప్రశాంతం


నంద్యాల పట్టణం లీడర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

వివరాలు 6లో

గోస్పాడు మండలం ఎం.కృష్ణాపురంలో 91శాతం ఓటింగ్ జరిగింది. గత ఎన్నికల్లో ఎప్పుడూ ఈ గ్రామంలో ఇంత ఓటింగ్ శాతం నమోదు కాలేదు.

నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ వివరాలు

ప్రాంతం	మొత్తం పోలింగ్ కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం	ఓటువేసిన పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం	శాతం
నంద్యాల అర్బన్	159	70,359	72,228	41	1,42,628	51,410	54,218	1	1,05,629	74.06
నంద్యాల రూరల్	57	23,300	24,083	3	47,386	20,554	20,960	0	41,514	87.61
గోస్పాడు	39	14,119	14,707	18	28,844	12,867	13,325	0	26,192	90.81
మొత్తం	255	1,07,778	1,11,018	62	2,18,858	84,831	88,503	1	1,73,335	79.20


నంద్యాల మండలం పాండురంగాపురంలో ఓటు వేసేందుకు వెళ్తున్న వృద్ధుడు

హ్యాపీ బర్త్ డే..
లే నాన్నా!

- పుట్టినరోజే తిరిగిరాని లోకాలకు..
- కోడుమూరులో విషపురుగు కాటుతో విద్యార్థి మృతి



7లో

చిన్నారిని మింగిన కుళాయి గుంత

తీర్పు భద్రం


స్ట్రాంగ్ రూంలో ఉంచిన ఈవీఎంలు

నూనెపల్లె: నంద్యాల ఉపఎన్నికల పోలింగ్‌లో ఉపయోగించిన ఈవీఎంలు స్ట్రాంగ్ రూంకు చేరుకున్నాయి. నియోజకవర్గంలోని నంద్యాల అర్బన్, నంద్యాల రూరల్, గోస్పాడు మండలాల్లో 255 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల కోసం ఉపయోగించిన ఈవీఎంలను

మిగతా 6వ పేజీలో ▶

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

బ్యూటీపార్లర్లు

ఉషా బ్యూటీపార్లర్, గణేష్ నగర్	9701593014
మణికంఠ జెంట్స్ బ్యూటీ పార్లర్	9642694670
మినాస్ బ్యూటీపార్లర్, అబ్దుల్లాఖాన్ఎస్టేట్	9394880774
అప్సర బ్యూటీ క్లినిక్, ఠాగూర్ నగర్	250148
బెంగళూర్ బ్యూటీపార్లర్,	9441020327
బన్ని బ్యూటీ పార్లర్,	257561
ధరణి బ్యూటీపార్లర్, ఎన్.ఆర్.పేట	222191
డయానాస్ బ్యూటీ కేర్, గాయత్రి ఎస్టేట్స్	230095
సౌందర్య బ్యూటీ క్లినిక్,	223072, 228575.
వనిత హెర్బల్ బ్యూటీ క్లినిక్, గాంధీనగర్	221047
రేష్మా హెర్బల్ బ్యూటీ పార్లర్	250828
సాయి ప్రియాంక బ్యూటీ క్లినిక్	9394546588
సాయిశ్రీ బ్యూటీపార్లర్, గాయత్రీ ఎస్టేట్	231151
దివ్యాస్ బ్యూటీ పార్లర్, గిప్సన్ కాలనీ	9494555521
శ్రీప్రియ హెర్బల్ బ్యూటీ పార్లర్, సి–క్యాంప్	9391042064
శ్రీనిధి బ్యూటీ పార్లర్, ఎస్వీ కాంప్లెక్స్	9849200356
శ్రీమెజెస్టిక్ జెంట్స్ బ్యూటీపార్లర్, ఎస్వీకాంప్లెక్స్,	9866387381

ఈవ్స్ లేడీస్ బ్యూటీ పార్లర్ (A/c), షాప్ నంబర్.12, జక్కం కాంప్లెక్స్, నంద్యాల రోడ్డు, కర్నూలు. సెల్ : 9908738801

జిమ్ సెంటర్లు

నేటి మహిళ (మహిళలకు మాత్రమే),
సెంట్రల్ ప్లాజా, కర్నూలు 9949044134
యూనిక్ జిమ్ సెంటర్, 9948658658
మాధవీ నగర్, నరసింగరావు పేట, కర్నూలు.
కర్నూలు స్టేడియం, జిమ్ సెంటర్, 225419

యోగా కేంద్రాలు

శ్రీ వాల్మీకి యోగా శిక్షణ కేంద్రం, మున్సిపల్ హై స్కూల్, కంట్రోల్ రూం దగ్గర, కర్నూలు. 9949125990

శ్రీ పతంజలి సాయినాథ్ యోగా శిక్షణ కేంద్రం, శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం, కర్నూలు. 9985489496

ఉచిత యోగా శిక్షణా కేంద్రం, కెమిస్ట్రీ భవన్, జయశ్రీ హోటల్ ప్రక్కన, కర్నూలు 9885195424

ఉచిత యోగా కేంద్రం, కర్నూలు స్టేడియం 225419

శ్రీ బాలాజి నేచురోపతి క్లినిక్, డా. సి. జయప్రకాశ్‌రెడ్డి, అశోక్‌నగర్, కర్నూలు. 254005

పతంజలి యోగా ఉచిత శిక్షణా కేంద్రం పెద్దమార్కెట్ దగ్గర, కర్నూలు 9346204472

ఆర్షా విద్యా కేంద్రం, నెహ్రూ నగర్, కర్నూలు 253661

పతంజలి యోగా శిక్షణ కేంద్రం, (నియర్) ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ,94402 91641,91777 07095.ఐశ్వర్య అపార్ట్‌మెంట్స్, నెహ్రూ నగర్, కర్నూలు 9440290182.

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్)	198
వెంకటరమణ కాలనీ ఎక్చేంజ్	252198
కలెక్టరేట్ ఎక్చేంజ్	277198
కృష్ణా నగర్ ఎక్చేంజ్	232198
బి–క్యాంప్ ఎక్చేంజ్	272198
హెడ్ పోస్టాఫీసు ఎక్చేంజ్	242198
ఎస్‌ఏపీ క్యాంపు ఎక్చేంజ్	259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్	228884

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీసు	100
అంబులెన్స్	108
అగ్నిమాపకం	101
నేర నిరోధక విభాగం	1090
ట్రాఫిక్ సహాయం	1073
విద్యుత్ ఫిర్యాదులు	155333
ఆరోగ్య సమాచారం	104
ఫ్రీ సర్వీస్ (ఆరోగ్యం)	102

బ్లడ్ బ్యాంకులు

ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్	255423
రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్	255347
'విశ్వభారతి' బ్లడ్ బ్యాంక్	229294
ఆర్‌ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్	223131

24 గం. మెడికల్ షాపులు

గౌరిగోపాల్	255499
సాయి గణేష్ (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255513
సాయి ఫార్మసి (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255065
అపోలో బుధవారపేట	279735
అపోలో గాంధీ నగర్	278968
అపోలో వన్‌టౌన్	243001
ఆర్‌కె మెడికల్ హాల్(కర్నూలు హార్ట్ అండ్ బ్రైన్ సెంటర్)	255966
శ్రీ గాయత్రి మెడికల్స్, శ్రీనివాస టాకీస్ పక్కన	9885906664

జిల్లా పోలీసు సమాచారం

కర్నూలు రేంజ్ డిఐజి	9440627214
ఎస్పీ కార్యాలయం	225700
ఎ.ఎస్.పి	9440795501
కర్నూలు డిఎస్‌పి	9440795511
కంట్రోల్ రూం	100, 221001
కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్	220093
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్	246100
వన్ టౌన్ పోలీస్ స్టేషన్	240012
టు టౌన్ పోలీస్ స్టేషన్	220189
3వ పట్టణ పోలీస్ స్టేషన్	277187
4వ పట్టణ పోలీస్‌స్టేషన్	259462
నేర పరిశోధనా కేంద్రం (సిసిఎస్)	220033
ఉలిందకొండ పోలీస్ స్టేషన్	237133

విద్యుత్ సమాచారం

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్	221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్	250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్	233304
బి–క్యాంపు సెక్షన్	229862
ఓల్డ్ టౌన్ సెక్షన్	240276

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

కర్నూలు(జిల్లా పరిషత్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ రోజు(గురువారం) ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీ రోగులకు చికిత్స చేస్తారు. ఆయా విభాగాల్లో ప్రొఫెసర్లతో పాటు అసిస్టెంటు ప్రొఫెసర్లు, పీజీవైద్యులు రోగులకుసేవలు అందిస్తారు.

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	రాజశేఖర్
14	జనరల్ సర్జరీ	జిలాని
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	జ్యోతిర్మయి
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	రమాదేవి
27	చెవి, ముక్కు,గొంతు(ఈఎన్‌టీ)	భానుమూర్తి
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాధులు)	రఘునందన్
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	గౌతమి
31	దంతచికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	న్యూరాలజీ	శ్రీనివాసులు
24	ప్లాస్టిక్ సర్జరీ	మంజులాబాయి
26	గ్యాస్ట్రో ఎంట్రాలజీ	బి.శంకరశర్మ

కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 3199	రూ. 4537
పొద్దుతిరుగుడు	రూ. 2088	రూ. 2088
ఆముదం	రూ. 4168	రూ. 4188
ఉల్లి	రూ. 1200	రూ. 2300
శనగలు	రూ. 4330	రూ. 4330
కందులు	రూ. 3677	రూ. 4070

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పత్తి	రూ.3368	రూ.5626
వేరుశనగ	రూ.2489	రూ.4816
పొద్దుతిరుగుడు	రూ.2751	రూ.3101
ఆముదాలు	రూ.4080	రూ.4160

ఆదోని మార్కెట్ యార్డు కాల్ సెంటర్: 18004252699

ఫోన్: 08512–252620

తిరుమల సమాచారం

తిరుమలలో బు'దవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాం.



సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాం

సేవలు:

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాం
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాం
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాం

గురువారం ప్రత్యేక సేవ: తిరుప్పావడ

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

కర్నూలు వాతావరణం

గరిష్టం కనిష్టం

35.2°/23.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేసీఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2




మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కర్నూలు టౌన్ - 99511 49182, రాజ్‌విహార్ - 97053 46981, అగ్రికల్చర్ -97053 46986, హాస్పిటల్-97053 46983, కొండారెడ్డి ఫోర్టు-9505880148, లీగల్ - 94408 75411, కల్చరల్ - 98493 67922, అర్బన్ - 99667 33904, ఓల్డ్‌సిటీ - 94927 86803, న్యూసిటీ - 94407 10153, సిటీ - 99514 04424, సీ క్యాంప్ - 81214 41029, కర్నూలు - 97053 48056, కర్నూలు(ఆర్‌యూ) - 98855 90542, కర్నూలు(వైఎస్‌ఆర్‌సర్కిల్) - 88011 83099





రాంభొట్ల దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడు



మట్టి వినాయకుని కొనుగోలు చేస్తున్న దృశ్యం



పూలబజార్‌లో విక్రయిస్తున్న రంగవల్లులు



వినాయక పూజా ఫలాలు



అరటిఆకులు



వివిధ రకాల బొజ్జ గనపయ్యలు



కొనుగోళ్లతో కిటకిటలాడుతున్న పూలబజారు

వినాయక సందడి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): నగరంలో వినాయక చవితి సందడి ఊపందుకుంది. పలు ప్రాంతాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసి విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఇప్పటికే కొన్ని చోట్ల గణపయ్యలను కొలువుంచారు. హైదరాబాద్ తర్వాత అత్యదిక రోజులు కర్నూలులో తొమ్మిది రోజుల పాటు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో పూజ సామగ్రి, పండగ వస్తువులకు సంబంధించిన ప్రత్యేక స్టాళ్లు పూలబజారు, సీ. క్యాంప్‌లో వెలిశాయి. శుక్రవారం పండగ నేపథ్యంలో వినాయక విగ్రహాలు, పూజలకు అవసరమైన సామగ్రి చెరుకుగడలు, అరటిఆకులు, పండ్లు, రంగువల్లులు తదితర కొనుగోళ్లతో బుధవారం ఆయా ప్రాంతాలు సందిగా కనిపించాయి.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కర్నూలు(ఆర్‌యూ): రాయలసీమ విశ్వవిద్యాలయ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్‌యూలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మహేంద్ర, సుబ్బరాయుడు మాట్లాడుతూ ఆర్‌యూలో చదివే విద్యార్థులకు 2015 సంవత్సరం నుంచి రెండు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్ అందలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక చాలా మంది విద్యార్థులు చదువుకు స్వస్తి పలకాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా జిల్లా సంక్షేమాధికారులు నిర్లక్ష్యం విడిచి వెంటనే వారికి ఫీజురీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాలు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, ఆంజనేయులు, విష్ణువర్ధన్, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్‌లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

● తపాలాశాఖ ఉద్యోగుల ధర్నా



మాట్లాడుతున్న రాష్ట్రనేత వరప్రసాద్

కర్నూలు (ఓల్డ్‌సిటీ): తపాలా శాఖలో ఖాళీ పోస్టులను సత్వరం భర్తీ చేయాలని ఆశాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. వివిధ సమస్యలపై గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం స్థానిక హెడ్ పోస్టాఫీసు గేటు వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ (ఎన్‌ఎఫ్‌పీఈ) రాష్ట్ర అడ్వయిజరీ కమిటీ సభ్యుడు వరప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల గోడును కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌పీఈ పోస్టుమేన్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, పీ3 యూనియన్ డివిజన్ కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సమాజం..యువత బాధ్యత

కర్నూలు సిటీ: ఉత్తమ సమాజం– యువత బాధ్యత అని జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ అంశంపై బుధవారం ఎస్టీబీసీ డిగ్రీ కాలేజీలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథి డా.బ్రహ్మారెడ్డి, ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డా.మనోరమ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నతమైన విలువలను అలవర్చుకుంటేనే ఉత్తములుగా రాణిస్తారన్నారు. విలువలు లేని విద్య గురువు లేని చదువులాంటిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు, ఆ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డిపై దాడికి చింతిస్తున్నాం

కర్నూలు సిటీ: ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై జరిగిన దాడికి ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం చింతిస్తుందని ఆ సంఘం అధ్యక్షుడు యాట.ఓబులేష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. కట్టమంచి స్కూల్‌లో విద్యార్థిని ప్రీతిబాయి మృతి చెందిందనే బాధలో ఈ ఘటన జరిగి ఉంటుందన్నారు.

గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

కర్నూలు(న్యూసిటీ): గోరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని శివసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం గోరక్షణశాలలో గోవులకు పూజలు నిర్వహించారు. అనంతరం గోవులను రక్షించాలని వాల్‌పోస్టర్లను విడుదల చేశారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

కర్నూలు సిటీ: సిల్వర్ జూబ్లీ డిగ్రీ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1,3 ఆధ్వర్యంలో మిలటరీ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడారు.

కర్నూలు | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

ప్రలోభాలు..బెదిరింపులు!

- నంద్యాల ఉప ఎన్నికలో హద్దులు దాటిన అధికారపార్టీ నేతలు
- క్యూలో నిల్చున్న ఓటర్లను భయపెట్టే యత్నం
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన వైఎస్సార్సీపీ శ్రేణులపై దాడులు
- టీడీపీ దౌర్జన్యాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు



పోలింగ్ కేంద్రంలో నాగ మౌనిక

సాక్షి బృందం, నంద్యాల :

ఉప ఎన్నికకు పదిరోజుల ముందు నుంచి ప్రలోభాలకు, బెదిరింపులకు దిగిన అధికార పార్టీ నేతలు ఎన్నికల రోజు కూడా అతే తంతు కొనసాగించారు. అధికార బలంలో ఎన్నికల కోడ్‌ను సైతం తూట్లుపపొడిచారు. ఓటింగ్ శాతం పెరిగితే తమపార్టీ ఓటమి తప్పదేమోనని భావించి క్యూలో నిలుచున్న ఓటర్లను సైతం భయభ్రాంతులకు గురిచేసేందుకు యత్నించారు. ఓటర్లకు డబ్బులు ఎరచూపడమే కాక, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వైఎస్సార్సీపీ ఏజెంట్లను బెదిరించారు. అధికార పార్టీ నేతల తీరుపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వైఎస్సార్సీపీ నేతలు ఆరోపించారు.



కౌన్సిలర్ కలాం, వైఎస్సార్సీపీ నేతపై దౌర్జన్యానికి దిగిన టీడీపీ నేతలు

నాగమౌనిక హల్‌చల్...

అధికార పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి చెల్లెలు నాగమౌనిక ఉదయం 9 గంటల ప్రాంతంలోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని హల్‌చల్ చేశారు. ఆమెకు ఓటు లేకపోయినా ఆత్మకూరు బస్టాండు వద్ద ఉన్న షాదీఖానాలో ఏర్పాటు చేసిన 46, 47, పురపాలక సంఘం కోట ప్రాథమిక పాఠశాలల్లో 55, 56 వద్దనున్న పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లింది. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలను, ఆయా పార్టీల ఏజెంట్ల ఐడీ కార్డులను పరిశీలించారు. అంతటితో ఆగకుండా క్యూలో ఉన్న ఓటర్లను టీడీపకే ఓట్లు వేయాలని బెదిరింపు ధోరణి ప్రదర్శించింది.

వైఎస్సార్సీపీ నేతలపై దౌర్జన్యం

58, 59, 60 పోలింగ్‌కేంద్రాల వద్ద అధికార పార్టీ నేతలు ఓటర్లను మభ్యపెడుతూ కనిపించారు. ఏజెంట్ల ముసుగులో ఏకంగా పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి డబ్బులు పంపిణీకి చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న 59, 60 వార్డుల వైఎస్సార్సీపీ నాయకులు, కౌన్సిలర్ కలాం టీడీపీ వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కలాంపై టీడీపీ నేతలు దాడికి దిగారు.

గోస్పాడులో అదే తీరు



గోస్పాడులోని లింగారెడ్డి ఇంటి ముందు మోహరించిన పోలీసులు

నంద్యాల సాక్షిబృందం : గోస్పాడు మండల కేంద్రంలో ఉంటున్న టీడీపీ నాయకుడు లింగా రెడ్డి అతని అనుచరులతో కలిసి గోస్పాడు, దీబగుంట్ల, యాళ్లూరు, కానాల , పసుర పాడు తదితర గ్రామాల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేశాడు. పోలీంగ్ బూత్‌కు సమీపంలో తమ అనుచరులతో తిష్టవేసి ఓటు వేయడానికి వచ్చిన ప్రతీ ఒక్కరిని బెదిరించారు. అధికార పార్టీకి ఓటు వేయకపోతే పెన్షన్ , రేషన్ కట్ అవుతుందని జనాన్ని ఇబ్బందులకు గురి చేశారు. అధికార పార్టీకి వ్యతిరేఖంగా పనిచేసిన వారిపై దాడులకు దిగుతామని, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తామని చెప్పారు. అయితే, అధికార పార్టీ నేతల తాటాకు చప్పుళ్లకు ఓటర్లు జడవలేదు. ఉదయం ఆరు గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతం

నంద్యాల సాక్షి బృందం: పలు ప్రాంతాల్లో చెదురుమదురు ఘటనలు మినహా..నంద్యాల ఉపఎన్నిక పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. వైఎస్సార్ కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు ఉపఎన్నికను సవాల్‌గా స్వీకరించాయి. ప్రజాబలం మెండుగా ఉన్న వైఎస్సార్‌సీపీని దెబ్బతీయాలని అధికార తెలుగుదేశం పార్టీ అనేక కుట్రలు పన్నింది. పోలింగ్ శాతం పెరిగితే వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని సర్వేలు తేల్చిచెప్పడంతో.. పోలింగ్ శాతాన్ని తగ్గించేందుకు టీడీపీ నేతలు అనేక ఎత్తులు వేశారు. అయితే వాటిని ప్రజలు చిత్తు చేశారు. బుధవారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా... నియోజకవర్గంలోని అనేక పోలింగ్ కేంద్రాల్లో 7గంటల కంటేముందే ఓటర్లు బారులు తీరారు. గతంలో జరిగిన ఎన్నికలకంటే ఈ ఎన్నికల్లో మధ్యాహ్ననికే 55 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. దీంతో అధికార పార్టీలో భయం పుట్టుకుంది. ఈ నేపథ్యంలో పోలింగ్‌ను నిలువరించేందుకు టీడీపీ నేతలు మందబలాన్ని ఉపయోగించారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారు. అయితే ఎక్కడా కూడా వైఎస్సార్‌సీపీ నేతలు ఆవేశాలకు లోనుకాకుండా సంయమనం పాటించారు. దీంతో పోలింగ్‌శాతం సాయంత్రం 6గంటల సమయానికి 79.20 శాతానికి చేరుకుంది.



నంద్యాల టౌన్ హాల్ పోలింగ్ కేంద్రంలో భూమా బ్రహ్మనందరెడ్డి

అత్యధిక పోలింగ్...

నియోజకవర్గంలోని నంద్యాల రూరల్, గోస్పాడు మండలాల్లో అత్యధికంగా పోలింగ్ శాతం నమోదైంది. యాళ్లూరు, గోస్పాడు, జిల్లెల్ల, నెహ్రూనగర్ గ్రామాల్లో భారీగా పోలింగ్ నమోదైంది. ఉదయం నుంచి మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు. గోస్పాడు మండలంలో చిన్న చిన్న సంఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. గోస్పాడు మండలంలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 14,303 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 91.81 శాతం పోలింగ్ నమోదైంది. నంద్యాల మండలంలో ప్రజలు ఉదయం నుంచి ఓటు వేయడానికి ఉత్సాహం చూపారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీకి పట్టుందని తెలుసుకున్న టీడీపీ నాయకులు ఓటింగ్ శాతం పెరగకుండా ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూశారు. కడప, ఆళ్లగడ్డ నుంచి వచ్చిన నాయకులు గ్రామాల్లో మాటువేసి ప్రజలను భయాందోళనకు గురిచేసి ఓటింగ్‌కు రాకుండా చూడాలని టీడీపీ నేతలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వైఎస్సార్‌సీపీ నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు ఇబ్బందులు పెట్టారు. అయినా వాటిని లెక్క చేయకపోవడంతో ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా ఉపయోగించుకున్నారు.

ప్రలోభాలు, అధికార దర్పం..

ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో అధికార తెలుగుదేశం పార్టీ అనేక ప్రలోభాలకు తెరతీసింది. అలాగే పోలీసు బలాన్ని ఉపయోగించుకుని వాతావరణాన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నించింది. ఈ నేపథ్యంలోనే పట్టణంలోని 75వ నంబర్ పోలింగ్ బూత్‌లో ఓ పోలీసు అధికారి వైఎస్సార్‌సీపీ ఏజెంట్ పాస్ లాక్కుని గొడవ సృష్టించేందుకు ప్రయత్నించారు. అలాగే పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో, గాంధీనగర్, ఎన్‌జీఓ కాలనీ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ నేతలు ఓటర్లకు డబ్బులు పంచి ప్రలోభాలకు గురి చేశారు. ఏపీ 21టీటీ 8753 మినీ లారీలో ఆళ్లగడ్డ నుంచి దొంగ ఓటర్లను నంద్యాలకు రప్పించి ఓటు వేయించేందుకు టీడీపీ నేతలు కృషి చేశారు. ఎన్నికల అధికారుల నిఘాలో బయటకు రావడంతో పది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి అఖిలప్రియ పట్టణంలోనే ఉండి అన్ని పోలింగ్ బూత్‌లను కలియ తిరుగుతూ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నం చేశారు. పలు సందర్భాల్లో మంత్రి సోదరి మౌనికారెడ్డి, సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అసహనంతో పోలీసులపై కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మొరాయించిన వీవీప్యాట్ యంత్రం...

సాక్షి బృందం, నంద్యాల : నందమూరి నగర్ పోలీంగ్ బూత్‌లో మూడున్నర గంటలపాటు ఈవీఎం మిషన్‌కు అనుబంధంగా ఉండే వీవీ ప్యాట్ యంత్రం మొరాయించింది. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6.40 గంటల వరకు మరమ్మతుకు నోచుకోలేదు. క్యూలో 70మందికిపైగా ఓటర్లు ఉన్నారు. ఈనేపథ్యంలో ఉన్నతాధికారులు అదనపు వీవీ ప్యాట్ యంత్రాన్ని అమర్చడంతో దాదాపు 7 గంటల ప్రాంతంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

బారులు తీరిన ఓటర్లు

సాక్షి బృందం, నంద్యాల : నంద్యాలలోనే ఆత్మకూరు బస్టాండు సర్కిల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన 46, 47, 48, 49, 50, 55, 56, 57, 58, 59, 60 పోలింగ్ బూత్‌లు ఓటర్లతో పోటెత్తాయి. గంటల తరబడి ఓటర్లు క్యూలో నిల్చొని మరీ ఓటు వేశారు. ఓట్లు వేసిన వారిలో అధికశాతం మంది మహిళలే ఉండటం గమనార్హం.

బతుకు దెరువు కోసం వచ్చి తిరిగిరాని లోకాలకు..

- లారీ ఢీకొని యువకుడు దుర్మరణం
- లారీని స్వాధీనం చేసుకున్న పోలీసులు



మృతి చెందిన నవీన్

ఓర్వకల్లు : మండల పరిధిలోని శకునాల గ్రామంలో నెలకొల్పిన సోలార్ పరిశ్రమలో జీవనోపాధి కోసం వచ్చిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై తిరిగిరాని లోకానికి వెళ్లాడు. ఈ ఘటన మండల కేంద్రమైన ఓర్వకల్లు గ్రామంలో బుధవారం రాత్రి 9:30 గంటల సమయంలో చోటు చేసుకుంది. శకునాల వద్ద ఏర్పాటు చేసిన సోలార్ పరిశ్రమలో పనిచేసేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన యువకులు గత ఏడాది వచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలలో రవాణా సౌకర్యాలను బట్టి ఇళ్లను అద్దెకు తీసుకుని నివాసముంటున్నారు. ఓర్వకల్లులో అల్లా బాబుకు చెందిన ఇంటిని సురేష్, నవీన్‌తో పాటు మరో ఇద్దరు అద్దెకు తీసుకున్నారు. వీరిలో నవీన్‌ది(19) వరంగల్ జిల్లా ఏటూరి నాగారం మండలం రామన్న గుడారం. తన వద్దకు వచ్చిన స్నేహితున్ని బస్సు ఎక్కించేందుకు జాతీయ రహదారిపైకి వచ్చిన ఈ యువకుడు.. తిరిగి వెళ్తుండగా నంద్యాల నుంచి కర్నూలు వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. ప్రమాదంలో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు లారీని అదుపు చేసేందుకు నన్నూరు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులను ఫోన్‌లో సంప్రదించారు. ఆ మేరకు ఖాజామియ అనే వ్యక్తి..లారీని అడ్డుకుని నిలిపివేశారు. ఇంతలోగా ప్రమాదానికి కారణమైన లారీని డ్రైవర్, క్లీనర్ నన్నూరు వద్ద వదిలేసి పరారైనట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. లారీని స్వాధీనం చేసుకొని.. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చంద్రబాబు నాయుడు తెలిపారు.

తీర్పు భద్రం

► 3వ పేజీ తరువాయి

ఆయా కేంద్రాలకు చెందిన పీఓల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఈఎస్‌సీ పాలిటెక్నిక్ కళాశాలలో కేటాయించిన రెండు స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. ఎన్నికల చీఫ్ అబ్జర్వర్ హుమాయింగ్ షూజ్యోతి చౌదరి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్, ఆర్‌డీఓ రామ్ సుందర్ రెడ్డి పర్యవేక్షణలో అర్ధరాత్రి దాటాక రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూంలను సీజ్ చేశారు. తిరిగి స్ట్రాంగ్ రూం తాళాలు ఈనెల 28వ తేదీన కౌంటింగ్ రోజున తెరుచుకోనున్నాయి.



ఈవీఎంలను భద్రపరుస్తున్న దృశ్యం


కుమారుడి మృతదేహాన్ని ఒడిలో పెట్టుకొని రోదిస్తున్న తల్లి నాగమణి

'పొద్దుపొడిస్తే పుట్టిన రోజు.. పుట్టిన రోజున ఎవరెవరికి చాక్లెట్లు ఇవ్వాలి. ఎన్ని గంటలకు కేకు కట్ చేయాలంటూ రాత్రి ముచ్చటగొలిపే మాటలు చెబితివి.. హ్యాపీ బర్త్‌డే లే నాన్నా లే... మీ సారొళ్లు వచ్చారు.. మీ స్నేహితులు వచ్చారు.. చాక్లెట్లు పంచు.. నాన్నా' అంటూ విగతజీవిగా మారిన ముద్దుల కుమారుడిని ఒడిలో పెట్టుకొని బేలగా బతిమాలుతూ ఆ తల్లి తల్లడిల్లిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది.

హ్యాపీ బర్త్ డే.. లే నాన్నా!

- పుట్టినరోజే తిరిగిరాని లోకాలకు..
- కోడుమూరులో విషపురుగు కాటుతో విద్యార్థి మృతి

కోడుమూరు రూరల్:

పట్టణంలోని చేనేత కాలనీలో ఓ విద్యార్థి విషపురుగుకాటుతో మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి.. కాలనీకి చెందిన నాగెళ్ల శేఖర్, నాగమణి దంపతులకు కుమార్తె శ్వేత , కుమారుడు కౌసిక్ (11) సంతానం. కౌశిక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 4 వతరగతి చదువుతున్నాడు. బుధవారం తన పుట్టిన రోజు కావడంతో మంగళవారమే పుట్టిన రోజుకు కావాల్సిన కొత్త దుస్తులు, కేక్, చాక్లెట్లను సిద్ధంగా ఉంచుకున్నాడు. రాత్రి యథావిధిగా తల్లిదండ్రులతో కలిసి నిద్రించాడు. బుధవారం తెలవారుజామున ఒంట్లో నలతగా ఉందంటూ తల్లిదండ్రులను నిద్రలేపాడు. వాంతులు, విరేచనాలు కావడంతో తల్లిదండ్రులు సమీపంలోని ఓ ప్రైవేట్ వైద్యుడి వద్దకు తీసుకెళ్లగా వైద్యుడు పరిశీలించి మందులిచ్చి పంపాడు. అయినప్పటికీ నయం కాకపోగా మరింత ఎక్కువ కావడం, నోట్లో నుంచి నురగ రావడంతో బెంబేలెత్తిన తల్లి దండ్రులు మళ్లీ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆ బాలుడు మృతి చెందినట్లు వైద్యుడు చెప్పడంతో తల్లిదండ్రులు కుప్పకూలారు. విషపురుగు ప్రభావంతో ఇలా జరిగిందని వైద్యుడు నిర్ధారించాడు. తల్లి కుమారుడి మృతదేహాన్ని ఒడిలో పెట్టుకొని హ్యాపీ బర్త్‌డే నాన్న లే అంటూ రోదించిన తీరు చూపరులను కలచివేసింది. విద్యార్థి మృతితో చేనేత కాలనీలో తీవ్ర విషాదం నెలకొంది.


పుట్టినరోజు కోసం తెచ్చుకున్న డ్రస్‌తో కౌశిక్

అదనపు కట్నం కోసం వేధింపులు.. కేసు నమోదు

హొళగుంద: మండలంలోని గజ్జహళ్లికి చెందిన హరిజన పైగేరి బొజ్జన్న అతడి కుటుంబ సభ్యులపై అదనపు కట్నం కోసం వేధింపుల కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ బీరప్ప బుధవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన తలారి మహాలక్ష్మికి అదే గ్రామానికి చెందిన బొజ్జన్నతో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. మహాలక్ష్మిని ఏడాది నుంచి అదనపు కట్నం కోసం భర్తతో పాటు కుటుంబ సభ్యులు మానసికంగా, శారీరకంగా వేధిస్తూ చిత్రహింసలకు గురి చేసేవారు. ఈక్రమంలో మహాలక్ష్మిని అత్త, మామ, తోడికోడళ్లు, బావతో పాటు 8 మంది దాడి చేసి బెదిరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ పేర్కొన్నారు.

ఉద్యోగం రాలేదని యువకుడి ఆత్మహత్య

కోవెలకుంట్ల: మిలట్రీలో ఉద్యోగం రాలేదని వెలగటూరుకు చెందిన నెరబోయిన రమేష్(22) బుధవారం విషపుగుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ శ్రీధ మేరకు.. గ్రామానికి చెందిన నెరబోయిన శ్రీనివాసులు, రామలక్ష్మమ్మలకు ముగ్గురు కుమారులు సంతానం కాగా రమేష్ రెండో వాడు. రమేష్ ఇంటర్ వరకు చదివి మిలట్రీ ఉద్యోగానికి మూడు సార్లు దరఖాస్తు చేసుకుని ప్రయత్నం చేశాడు. అయితే ఈ ప్రయత్నంలో విఫలమయ్యాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రమేష్ ఇంట్లో ఎవరూలేని సమయంలో విషపుగుళికలు మింగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని హుటాహుటిన కోవెలకుంట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం నంద్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఇసుక మాఫియా ఆగడాలు అరికట్టండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఆదేశాలు


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లా నుంచి ఇసుక ఇతర రాష్ట్రాలు, ఇతర జిల్లాలకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా ఇసుక మాఫియా ఆగడాలు అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకను స్థానిక అవసరాలకే వినియోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర ప్రాంతాలకు తరలించరాదన్నారు. గృహ నిర్మాణాల్లో పురోగతి లేదని, పనులు వేగవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ అమలుకు సంబంధించి అన్ని జిల్లాలకు ఆడిటింగ్ టీమ్‌లను పంపుతున్నామని, అన్ని రికార్డులు, రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగి ఉంటే సంబంధిత ఎంపీడీఓ, ఏపీఓలను బాధ్యులను చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో వర్షాలు పడుతున్నందున మొక్కలు నాటడంపై దృష్టి సారించాలన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామాల్లో నీటి సమస్య ఉంటే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడానికి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కర్నూలు నుంచి జెడ్పీ సీఈఓ ఈశ్వర్, డ్వామా పీడీ పుల్లారెడ్డి, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథరెడ్డి, డీఎంహెచ్ఓ నరసింహులు, మైనింగ్ ఏడీ నటరాజన్ పాల్గొన్నారు.

చిన్నారిని కబళించిన కుళాయి గుంత

మంత్రాలయం: కుళాయి గుంతలో పడి చిన్నారి మృత్యువాత పడిన సంఘటన వగరూరులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి..మాల నాగరాజు, పార్వతమ్మ దంపతుల తొలి సంతానం ఉమేష్(3). బుధవారం సాయంత్రం తాగునీటి కోసం తల్లి కుమారుడితో కలిసి మాలగేరిలోని కుళాయి గుంతకు వెళ్లింది. మొదటి బిందె నీరు పట్టుకుని ఇంటికి వచ్చింది. తర్వాత వచ్చి చూడగా కుమారుడు కనిపించకపోవడంతో ఆడుకోవడానికి వెళ్లాడని గేరిలో వెతకసాగింది. అయితే చిన్నారిలో కుళాయి గుంతతో ఆడుకుంటూ నీటిలో పడిపోయాడు. దాదాపు మనిషి ఎత్తు నీరు నిల్వడంతో ఎవ్వరూ చూసుకోలేకపోయారు. కొద్దిసేపటి తర్వాత గ్రామానికి చెందిన ఒకాయన నీటిని పట్టుకునేందుకు గుంతలోకి దిగాడు. ఇంతలో ఆయన కాలికి బాలుడు దేహం తలిగింది. పైకి తీసి చూడగా చిన్నారి ఉమేష్ విగతజీవిగా కనిపించాడు. చిన్నారిని గ్రామంలోని ఓ ఆర్ఎంపీ వైద్యుడితో పరీక్ష చేయించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. చిన్నారి మృతితో తల్లిదండ్రులు బోరున విలపించారు.



బాలుడు పడిన కుళాయి గుంత, మృత్యువాత పడిన చిన్నారి ఉమేష్

వాహనం ఢీ.. గుర్తుతెలియని వ్యక్తి మృతి


మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

జూపాడుబంగ్లా: తంగెడంచ చెక్‌పోస్టు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ అశోక్ వివరాల మేరకు..మతిస్థిమితం లేని వ్యక్తి జూపాడుబంగ్లా పరిసరప్రాంతాల్లో సంచరిస్తూ దయతలచిన వారు పెట్టే భోజనం తిని కాలం వెళ్లదీసేవాడు. బుధవారం తెల్లవారుజామున రోడ్డుపై వెళ్తున్న అతడిని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తలకు తీవ్ర గాయాలు కావడం, రక్తస్రావం ఎక్కువకావడంతో అక్కడే మృతి చెందాడు. తెల్లవారిన తర్వాత విషయం తెలుసుకొన్న ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని మృతి చెందిన వ్యక్తి వివరాల కోసం ఆరా తీశారు. ఎలాంటి వివరాలు లభ్యం కాకపోవడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలిసిన వారెవరైనా ఉంటే జూపాడుబంగ్లా పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.

మద్యం సీసాల స్వాధీనం

కర్నూలు(హాస్పిటల్): నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో పలువురు వ్యక్తుల నుంచి బుధవారం ఎక్సైజ్ పోలీసులు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి..కర్నూలు నగరానికి చెందిన కె.మహేష్ అనే వ్యక్తి వద్ద తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 మద్యం సీసాలు, మామిదాలపాడు వద్ద ఈడిగ రవిచంద్ర గౌడ్ వద్ద 55 మద్యం బాటిళ్లను ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. అలాగే కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ వద్ద బి.అంజి, ఎస్.రఘు వద్ద 19 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దాడులలో ఎస్ఐలు ఎం.శంకర్, కె.నవీన్ బాబు, ఎం.హరికృష్ణ, మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ బి.ప్రకాష్, ఎస్.వెంకటస్వామి, ఎస్.వెంకటనాయుడు, సి.లక్ష్మన్న, పి.జీవమణి, ఎం.విద్యాప్రియదర్శిని పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య


బెస్త వెంకటయ్య

కర్నూలు (టౌన్): చేసిన అప్పులు తీర్చలేక ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మహబూబ్‌నగర్ జిల్లా బుద్ద సముద్రం గ్రామానికి చెందిన బెస్త వెంకటయ్య (63) వృత్తిరీత్యా రైతు. ఈనెల 22న నగరంలోని స్థానిక జోహరాపురంలోని తన తమ్ముడు ఇంటికి వచ్చాడు. బుధవారం మధ్యాహ్నం బయటికి వెళ్లివస్తానని చెప్పి వెళ్లి ఆయన స్థానికంగా హంద్రీనది ఒడ్డున ఉన్న ఎల్లారెడ్డి పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని వివరాలు సేకరించారు. మృతుడి భార్య బెస్త బాలమణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

చదివినా గుర్తింపు లభించలేదని విద్యార్థి..

మంత్రాలయం రూరల్: ఎంత చదివినా తన ప్రతిభకు గుర్తింపు లభించడం లేదని మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాధవరంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజారెడ్డి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన లక్ష్మి కుమారుడు శివాజీ(15) స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. రోజువారిలాగానే పాఠశాలకు వెళ్లాడు. చదువులో కష్టపడి చదివినా ఫలితం దక్కడం లేదని మనస్థాపానికి గురయ్యాడు. ఈక్రమంలో బుధవారం ఉదయం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఇనుపకొక్కీ ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు తొలగించేలోపు మరణించాడు. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మట్కాబీటర్ అరెస్టు


అరెస్టయిన షెక్షావలి

కర్నూలు (టౌన్): వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిన్నరంగరాజు వీధికి చెందిన షెక్షావలి తన ఇంటి సమీపంలో మట్కా నిర్వహిస్తుండగా అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా నిందితుడి నుంచి రూ.27,220 నగదు, ఐదు మట్కా చీటీలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఓటెత్తి


నిఘా నీడలో.. నంద్యాల టౌన్ హాల్ వద్ద భద్రతా బలగాలు


చంటి బిడ్డలతో.. వైఎస్‌నగర్‌లో ఓటేసేందుకు వస్తున్న మహిళలు


ఓటెత్తారు.. నంద్యాలలో బారులుదీరిన ఓటర్లు


బందోబస్తు.. దీబగుంట్ల పోలింగ్ కేంద్రం వద్ద ఎస్పీ ఏసుబాబు


కాసేపు కూర్చుందాం.. దీబగుంట్లలో పోలింగ్ ఆలస్యం కావడంతో కూర్చున్న మహిళలు


నంద్యాల టౌ


నంద్యాలలో ఓటు హక్కును వినియోగించుకున్న శిల్పా మోహన్‌రెడ్డి కుమారుడు శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, కోడలు నాగినిరెడ్డి


పర్యవేక్షణ.. నంద్యాలలో ఎస్పీ గోపీనాథ్‌జట్టి


పసురపాడులో చంటిబిడ్డలతో మహిళలు


మొదటిసారిగా..


సేవ.. వృద్ధురాలికి సాయం చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్






చాపిరేవులలో గుర్తింపు కార్డులు చూపుతున్న మహిళలు


చైతన్యం.. బారులుదీరిన ఓటర్లు



్‌హాల్‌లో బారులుదీరిన ఓటర్లు



ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా నంద్యాల నియోజకవర్గ ప్రజలు ఓటెత్తారు. మహిళా లోకం తరలివచ్చింది.. చంకన చంటి బిడ్డతో కొందరు, పిల్లాపాపలతో మరికొందరు, మేము సైతం అంటూ ఊతకర్ర ఆసరాగా వృద్ధులు.. తొలి అవకాశమంటూ నవ ఓటర్లు.. బాధ్యతగా యువత.. ఉద్యోగులు ఈవీఎం మీట నొక్కారు. దశాబ్ద కాలంలో ఓట్ల శాతం ఇంతగా ఎన్నడూ నమోదు కానీ విధంగా ఓటేశారు. నంద్యాల ఉపఎన్నిక పోలింగ్ బుధవారం రికార్డును సృష్టించింది. ఉదయాన్నే పోలింగ్ ప్రారంభమవగా.. ఓటేసేందుకు ప్రజలు బారులుదీరారు. సాయంత్రం వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. భారీ బందోబస్తు మధ్య, కట్టుదిట్టమైన నిఘా నీడలో పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికలో ఓటరు ఇచ్చిన ప్రజా తీర్పు ఈవీఎంల్లో నిక్షిప్తమైంది.

– నంద్యాల

న చైతన్యం



ఓటు వజ్రాయుధం.. ఓటరు కార్డు చూపుతున్న మహిళలు



తీర్పు ఇవ్వడానికి.. చాపిరేవులలో ఓటేసేందుకు వెళ్తున్న మహిళలు





వైఎస్‌ఆర్ నగర్‌లో పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న ముస్లిం మహిళలు



నందమూరినగర్‌లో..







మీ ఓటు ఎంతో అమూల్యం.. నంద్యాలలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వృద్ధులు



నంద్యాల ఎస్పీజీ గ్రౌండ్‌లో..





ఓటేసి వస్తున్న దివ్యాంగులు



చిన్నారితో మహిళ..



అనధికారిక కర్ఫ్యూ.. నంద్యాల పట్టణంలో మూతపడిన దుకాణాలు

ఆదిలోనే అడ్డంకులు

- నిలిచిపోయిన సమీకృత ఆర్థిక భవన సముదాయ పనులు
- భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ అభ్యంతరం
- స్థలంపై విచారణ జరపాలని కలెక్టర్ ఆదేశాలు



సమీకృత ఆర్థిక భవన సముదాయానికి కేటాయించిన స్థలం

కర్నూలు(అగ్రికల్చర్):

ఆర్థిక సమీకృత భవన సముదాయ పనులకు ఆదిలోనే అంతరాయం ఏర్పడింది. భవన సముదాయానికి కేటాయించిన స్థలంపై తమకు హక్కులు ఉన్నాయని భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ప్రతినిధులు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో పనులు ప్రారంభమైన మొదటి రోజే ఆగిపోయాయి . జిల్లా ట్రెజరీ, స్టేట్ ఆడిట్ జిల్లా కార్యాలయం, పే అండ్ అకౌంట్స్ జిల్లా కార్యాలయం, ఎస్‌బీఐ ట్రెజరీ బ్రాంచ్‌లను ఒకే భవన సముదాయంలో నిర్వహించేందుకు ఆర్థిక శాఖ చర్యలు తీసుకుంది. అందులో భాగంగా భవన నిర్మాణానికి రెవెన్యూ అధికారులు కర్నూలు క్లబ్‌కు ఎదుట, ఏఐటీయూసీ కార్యాలయం వెనుక ఉన్న 44 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. రెవెన్యూ రికార్డుల్లో ఆ స్థలం ఎవ్వరికి కేటాయించినట్లు లేకపోవడంతో అధికారులు కొన్ని నెలల క్రితమే అడ్వాన్స్ పొజిషన్ ఇచ్చేశారు. తర్వాత ప్రభుత్వం టెండర్లు పిలువడం, కాంట్రాక్టు ఖరారు కావడంతో పాటు అగ్రిమెంట్ అయిపోయింది. ఇంజినీరింగ్ అధికారులు మార్కింగ్ సైతం ఇచ్చారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఆర్థిక సమీకృత భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సిద్ధం కాగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు అడ్డుకున్నారు. ఈ స్థలంపై తమకు హక్కులు ఉన్నాయంటూ అభ్యంతరం తెలిపారు. మరోవైపు జిల్లా విద్యా శాఖాధికారి కూడా జిల్లా కలెక్టర్‌ను కలిసి ఆ స్థలం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌కు సంబంధించినదని చెప్పారు. భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ప్రతినిధులు ఈ స్థలంపై రాష్ట్ర గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో గవర్నర్ దానిని పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు పంపినట్లు తెలిసింది. అక్కడి నుంచి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు రావడంతో సమీకృత ఆర్థిక భవన సముదాయం పనులకు ప్రారంభంలోనే బ్రేక్ పడింది. రెవెన్యూ రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించి ఈ స్థలాన్ని గతంలో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌కు కేటాయించామా లేదా అనే దానిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని కర్నూలు ఆర్‌డీఓ హుసేన్ సాహెబ్‌ను కలెక్టర్ ఆదేశించారు.

చివరి ఆయకట్టుకు నీరందించడమే లక్ష్యం



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాం

- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం
- అధికారులతో కలిసి ఆలూరు బ్రాంచి కెనాల్‌పై పర్యటన

చిప్పగిరి : ఆలూరు బ్రాంచి కెనాల్ (ఏబీసీ) చివరి ఆయకట్టుకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. బుధవారం ఏబీసీ కాలువ ఈఈ రామకృష్ణ, డీఈ వెంకటరమణ, ఏఈలు తిమ్మారెడ్డి, ప్రసాద్‌లతో కలిసి ఆయన ఏబీసీ కాలువపై పర్యటించి కమ్మకొట్టాల వద్ద ఉన్న పాత తూంను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పటిలాగే పాత తూం నుంచి ఏబీసీ కాలువకు హంద్రీనీవా నుంచి సాగునీరు అందించి రైతన్నలను ఆదుకోవాలని అధికారులను కోరారు. ఇందుకు స్పందించిన ఈఈ రామకృష్ణ శ్రీశైలం డ్యాంలో 834 నుంచి 810 టీఎంసీల నీరు ఉంటే కాలువకు నీరు సరఫరా అయ్యేలా చూస్తామని చెప్పారు. హంద్రీనీవా కాలువ నుంచి ఏబీసీ కాలువకు ప్రస్తుతం అనధికారికంగా సాగునీరు అందుతోందని, శాశ్వతంగా తూం ఏర్పాటుపై అసెంబ్లీలో మరోసారి ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. రైతులు అధైర్యపడవద్దని, ఈ ఏడాది కూడా హంద్రీనీవా నుంచి నీరు అందించేలా చూస్తానని హామీనిచ్చారు. అనంతరం చాయాపురం వద్ద ఉన్న కాలువపై పర్యటించి ఖాజీపురం, గుమ్మనూరు పరిధిలో దాదాపు 40 వేల ఎకరాల ఆయకట్టు భూములు బీళ్లుగా మారే అవకాశం ఉందని, తూం ద్వారా సాగునీటిని అందించాలని హంద్రీనీవా ఈఈ రాజశేఖర్, డీఈ జగన్‌మోహన్‌రెడ్డిలకు సూచించారు. ఇందుకు వారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మనూరు నారాయణ, సుధ, నారి, ఖాజీపురం నాగరాజు, చిదానంద, మాజీ ఎంపీటీసీ ఈరన్న, శ్రీధర్‌రెడ్డి, దేవేంద్ర తదితరులు ఉన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశీలి టంగుటూరి



టంగుటూరు ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఎస్. సత్యనారాయణ

కర్నూలు(అగ్రికల్చర్): టంగుటూరి ప్రకాశం పంతులు బహుముఖ ప్రజ్ఞాశాలి, దీరోదాత్తుడు అని జిల్లా కలెక్టర్ ఎస్. సత్యనారాయణ అన్నారు. బుధవారం కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వం తరుపున ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కార్యక్రమాన్ని నిరాడంబరంగా చేపట్టారు. జేసీ–2 రామస్వామి, డీఆర్‌ఓ గంగాధర్‌గౌడు తదితర జిల్లా అధికారులు ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం పంతులును స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడవాలని సూచించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో టంగుటూరి పోరాడిన తీరు పలువురికి ఆదర్శంగా నిలిచిందన్నారు.ఆయన జీవన విధానం,పోరాట పటిమను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఓ ఆనంద్‌నాయక్, కర్నూలు ఆర్‌డీఓ హుసేన్ సాహెబ్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రిన్సిపాళ్ల సమావేశం

కర్నూలు సిటీ: జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, ఆదర్శ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేశామని డీవీఈఓ సుబ్రమణ్యేశ్వరరావు, ఆర్ఐఓ పరమేశ్వరరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జ్ఞానభూమి, బయోమెట్రిక్, ఆన్‌లైన్ అడ్మిషన్లపై చర్చిస్తామని వారు పేర్కొన్నారు.

2015 ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు

–54,660 మంది రైతులకు రూ.45.22 కోట్లు విడుదల

కర్నూలు(అగ్రికల్చర్): 2015 కరువుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీని మంజూరు చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2015లో 40 మండలాలు కరువుబారిన పడ్డాయి. 3,18,167 మంది రైతులు పంటలను 33 శాతం పైగా నష్టపోయారు. వీరికి రూ.277.58 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే 2016–17లోనే ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల అయినప్పటికీ రూ.232 కోట్లు మాత్రమే పంపిణీ చేశారు. మిగిలిన మొత్తానికి వ్యవసాయాధికారులు బిల్లులు ట్రెజరీలకు పంపినా ల్యాప్స్ అయ్యాయి. మిగిలిన మొత్తాన్ని విడుదల చేయాలని జిల్లా యంత్రాంగం ప్రభుత్వాన్ని పలు సార్లు కోరింది. ఎట్టకేలకు పెండింగ్‌లో ఉన్న రూ.45.22 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రిన్స్‌పల్ సెక్రటరీ మన్‌మోహన్ సింగ్ జీఓ విడుదల చేశారు. ఈ మొత్తాన్ని 54,660 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాల్సి ఉంది. అయితే దీనికి సంబంధించి వ్యవసాయశాఖ ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది.

27న నరసింహస్వామికి స్వాతి నక్షత్ర పూజలు

కర్నూలు(న్యూసిటీ) : బాలాజీ నగర్‌లోని అహోబిలం మఠం లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఈనెల 27వ తేదిన ఉదయం 6గంటలకు స్వామి వారికి స్వాతి నక్షత్రం పూజలు నిర్వహిస్తామని ప్రధాన అర్చకులు పరవస్తు సూరి తెలిపారు. స్వామివారి జన్మనక్షత్రం కావటంతో లక్ష్మీదేవి సమేత నరసింహస్వామి అభిషేకం, కుంకుమార్చనలు జరుగుతాయని చెప్పారు. ఆరోజు స్వామిని దర్శించుకొంటే ఆర్థిక మానసిక, గ్రహ బాధలు తొలగిపోతాయని వివరించారు.

పెద్దాసుపత్రిలో పేయింగ్ బ్లాక్ తనిఖీ



పేయింగ్ బ్లాక్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

కర్నూలు(హాస్పిటల్) : కర్నూలు ప్రభుత్వాసుపత్రిలోని పేయింగ్ బ్లాక్‌ను బుధవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్లాక్ కింది అంతస్తులో ఉన్న ఆరోగ్యశ్రీ కార్యాలయాన్ని పరిశీలించి అక్కడి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. అనంతరం మొదటి, రెండవ, మూడవ అంతస్తులను పరిశీలించారు. మొత్తం ఎన్ని గదులు ఉన్నాయి, ఏయే గదులను దేని కోసం ఉపయోగిస్తున్నారు, ఎవరు ఉంటున్నారని ఉద్యోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనధికారికంగా ఉంటున్న పలువురు వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులను గదులను ఖాళీ చేయాలని ఆదేశించారు. పేయింగ్‌బ్లాక్ ద్వారా ఆసుపత్రికి అదనపు ఆదాయాన్ని సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహులు, ఇన్‌చార్జి సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ శ్రీరాములు, మేనేజర్ భానుకుమార్ తదితరులు ఉన్నారు.

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా హనుమంతరెడ్డి



హనుమంతరెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు

కర్నూలు(టౌన్) : భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షునిగా హనుమంతరెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు ఆధ్వర్యంలో పార్టీ అనుబంధ కమిటీలను ఎన్నుకున్నారు. ఇప్పటికే బీజేవైఎం జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్న హనుమంతరెడ్డిని మరోసారి ఎన్నుకుంటున్నట్లు హరీష్‌బాబు ప్రకటించి ధ్రువపత్రాన్ని ఆయన అందజేశారు. హనుమంతరెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రెండవసారి ఎన్నుకున్నందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని చెప్పారు.

అహోబిలేశుడి హుండీ ఆదాయం లెక్కింపు

ఆళ్లగడ్డరూరల్: ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలేశుడి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఆలయ ఈఓ కామేశ్వరి ఆధ్వర్యంలో 3 నెలలకు సంబంధించి హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. పావన నరసింహస్వామి సన్నిధిలోని హుండీలో రూ.5,48,343 నగదు, 14 గ్రాముల బంగారం, 1కిలో 200 గ్రాముల వెండి లభించింది. అలాగే ఎగువ అహోబిలంలో లక్ష్మీనరసింహస్వామికి రూ.28 లక్షల నగదు, 114 గ్రాముల బంగారం, 3కిలోల 700 గ్రాముల వెండి, దిగువ అహోబిలంలో రూ15,82,526 నగదు, 24 గ్రాముల బంగారం, 1కిలో 400 గ్రాముల వెండి వచ్చిందని ఈఓ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీడీఎస్‌ల సమ్మె విరమణ

కర్నూలు (ఓల్డ్‌సిటీ): కమలేశ్ చంద్ర కమిటీని అమలు చేసి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వారం రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు మంగళవారం రాత్రి సమ్మెను విరమించారు. ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు ఈనెల 16 నుంచి సమ్మె ప్రారంభించారు. వీరి సమ్మెతో గ్రామీణ ప్రాంతాల పోస్టాఫీసులు దాదాపుగా మూతబడ్డాయి. గ్రామీణులకు వారం రోజుల పాటు తపాలా సేవలు నిలిచాయి. మంగళవారం రాత్రి జాతీయస్థాయిలో అధికారులకు, యూనియన్ నాయకులకు మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను విరమించారు.

సమష్టి విజయం

పోరాటాలకు ప్రభుత్వం దిగి వచ్చి డిమాండ్ల పరిష్కారానికి అంగీకరించడం జీడీఎస్‌ల సమష్టి విజయమని ఏఐజీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి వి.లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. సమ్మె విరమణ సందర్భంగా ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. 40 రోజులుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ వద్ద చలన రహితంగా ఉన్న కమేలేశ్ చంద్ర కమిటీ నివేదికకు అనుమతులు మంజూరు చేసేలా తపాలా శాఖలోని అత్యున్నత స్థాయి వ్యక్తులు ఆర్థిక మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపేందుకు సిద్ధమయ్యారన్నారు.

చెట్టు నిండా కంకులు..

పంటంతా తాలు

- నాసిరకం విత్తనాలతో మోసపోయిన మొక్కజొన్న రైతు
- ఒకే చెట్టుకు ఐదు కంకులు
- పాలకంకి దశలో విచ్చుకుంటున్న పొత్తు
- న్యాయం చేయాలంటున్న బాధితుడు



సాగుచేసిన మొక్కజొన్న పంట, పాలకంకి దశలో విచ్చుకున్న కంకి



పంటను చూపుతున్న రైతు రియాజ్

మిడుతూరు: నాసిరకం మొక్కజొన్న విత్తనాలతో ఓ రైతు నట్టేట మోసపోయాడు. పెట్టుబడి కూడా చేతికొచ్చే పరిస్థితి లేకపోవడంతో ఆందోళన చెందుతున్నాడు. ఉప్పలదడియ గ్రామానికి చెందిన రైతు రియాజ్ వలి తన బోరు బావి కింద 2.50 ఎకరాల పొలంలో మొక్కజొన్న సాగు చేశాడు. కర్నూలు నగరంలోని కొత్తబస్టాండు వద్ద ఉన్న ఓ విత్తన విక్రయ కేంద్రంలో ఇండస్ వాలీ అగ్రోసీడ్స్ కంపెనీకి చెందిన హైబ్రీడ్ మైజ్ 522 రకం విత్తనాలను కొనుగోలు చేశాడు. ఎకరాకు రూ. 50 వేలకు పెట్టుబడి పెట్టాడు. అయితే ప్రతి మొక్కకు కంకులు 4 నుంచి 5 దాక వచ్చాయి. ప్రస్తుతం మొక్కజొన్న ఏపుగా పెరిగి పాల కంకి దశలో ఉంది. కంకిమీద ఒగుడు విచ్చుకోవడం, కంకిమీద కంకి రావడం, తదితర లక్షణాలతో పంటంతా తాలు వచ్చే ప్రమాదం ఉండటంతో రైతు దిగాలు చెందుతున్నాడు. విషయాన్ని విత్తన కంపెనీ ప్రతినిధులకు తెలుపగా ప్రస్తుత పంటను తొలగించుకోమని, తిరిగి విత్తనాలను ఉచితంగా ఇస్తామని చెప్పి తప్పించుకున్నట్లు బాధిత రైతు చెబుతున్నాడు. నకిలీ విత్తనాలు అంటగట్టిన కంపెనీపై వ్యవసాయాధికారులు చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు.

కార్పొరేట్లకు అచ్చేదిన్.. రైతులకు చచ్చేదిన్

సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకరరెడ్డి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకరరెడ్డి

కల్లూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మూడేళ్ల పాలన కార్పొరేట్లకు అచ్చేదిన్.. రైతులకు చచ్చేదిన్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి వెంకటరాముడు అధ్యక్షతన సీపీఎం జీపు జాతా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి జీపు జాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారస్సు మేరకు రైతు పెట్టిన పెట్టుబడికి 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని ఎన్నికల హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన అచ్చేదిన్ కేవలం కార్పొరేటర్లకే లాభిస్తుందని, రైతులకు మాత్రం చచ్చేదిన్‌గా మారిందన్నారు. ఏపీ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి సోమన్న మాట్లాడుతూ తొగర్చేడు గ్రామం వద్ద హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌పై ఒక తూము ఏర్పాటు చేస్తే 20 గ్రామాల ప్రజలకు తాగు, సాగునీరందుతుందన్నారు. ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29, 30వ తేదీల్లో చేపట్టే రిలే దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ. కృష్ణ, నాయకులు హరిబాబు, మధు, రంగస్వామి, రాజు, అయ్యన్న, మాదాలు, లింగన్న, మారెన్న, రామకృష్ణ, చిన్నయ్య, ఎర్రమద్ది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించండి



మాట్లాడుతున్న ఏపీ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం కన్వీనర్ అలివర్ రాయ్

కర్నూలు (టౌన్): రాష్ట్ర క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను ప్రభుత్వం వెంటనే నియమించాలని ఏపీ క్రిస్టియన్ లీడర్స్ ఫోరమ్ కన్వీనర్ అలివర్ రాయ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక రాక్‌వుడ్ చర్చి ఆవరణలో క్రైస్తవ నాయకులు, ఆర్చ్ బిషప్స్, వివిధ తెగల బిషప్స్, క్రైస్తవ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న క్రైస్తవుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రైస్తవుల ఐకమత్యం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో తిరిగి క్రైస్తవుల సమస్యలపై చర్చిస్తామన్నారు. కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్లకు సంవత్సరానికి రూ. 6 లక్షలు లోపు ఆదాయం ఉన్నవారికి అర్హత ఇచ్చిందన్నారు. అయితే క్రైస్తవుల విషయంలో సంవత్సర అదాయం రూ.1లక్ష లోపు ఉన్నవారికే అంటూ వివక్ష చూపుతోందన్నారు. సమావేశంలో స్థానిక నాయకులు ఆర్.ఆర్.డి.సజీవరావు, జార్జిరాజు, విలియమ్స్, సువర్ణరాజు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.





ముళ్లపొదల మధ్య, కంకరపై కష్టంగా నడుస్తున్న మహిళలు, (ఇన్‌సెట్) రోడ్డు పనులు నిలిచిపోయాయని చెబుతున్న కాలనీవాసులు

- లెక్చరర్స్ కాలనీలో అసంపూర్తిగా రోడ్డు
- కంకర వేసి వదిలేసిన వైనం
- ఇబ్బందుల్లో కాలనీ వాసులు

నడక యాతన

మాధవ నగర్ (కల్లూరు) :

సీసీ రోడ్లు వేసేందుకు మట్టిరోడ్లను తవ్వి అలాగే వదిలేశారు. దీంతో ఆరు నెలలుగా 20వ వార్డులోని లెక్చరర్స్ కాలనీ వాసులు యాతన అనుభవిస్తున్నారు. వృద్ధులు, మహిళలు రాకపోకలు సాగించలేక ఇళ్లకే పరిమితమవుతున్నారు. రోడ్లను తవ్వి.. సగం వరకు చిప్స్ (జీరో సైజు కంకర) వేసి అలాగే ఉంచారు. కంకరపై నడక నరకాన్ని చూపుతోంది. రోడ్డు చుట్టూ ముళ్లపొదలు భయాన్ని గొల్పుతున్నాయి. డ్రెయినేజిలు లేకపోవడంతో ఇళ్లలోనుంచి వచ్చే మురుగు ఖాళీ ప్లాట్లలోకి చేరుకుంటోంది. ఫలితంగా ఇవి మురుగు కుంటలుగా మారుతున్నాయి. పందుల భయంతో కాలనీవాసులు బేంబేలెత్తిపోతున్నారు. దుర్వాసన, దోమలు అధికం కావడంతో సమీపంలోని ఇళ్ల వాళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టం లేదు. సమస్యలపై సంబంధిత కార్పొరేషన్ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేసినా స్పందన లేదని కాలనీవాసులు వాపోతున్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి



ఇంటి ముంగిట ఉన్న మట్టిని తవ్వేసి మెట్లు తొలగించారు. రోడ్డు పనులు త్వరగా చేస్తారని ఓపిక పట్టాం. అయితే మూడు నెలలు అయినా కంకర వేయలేదు. మూడు నెలల క్రితం సగం వరకు కంకర వేసి వదిలేశారు. ఇప్పటికీ మా ఇంటి ముందు మట్టిదారే ఉంది. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి. **– హేమలతమ్మ**

స్తంభాలు, వీధి లైట్లు వేయించాలి



కాలనీలో దూరం దూరంగా మూల మలుపుల వద్ద విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. వాటి మధ్యలో మరో స్తంభం అవసరం ఉన్నా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం లేదు. వీధి లైట్లు వెలగకపోవడంతో చీకట్లో విషపురుగుల సంచారం అధికంగా ఉంటోంది. దారికి ఇరువైపులా ముళ్లపొదలు పెరగడంతో చాలా ఇబ్బందిగా ఉంది. **– దస్తగిరమ్మ, కాలనీవాసి**

కంకరపై నడవ లేకపోతున్నాం



రోడ్లు వేస్తామని పనులు ప్రారంభించిన అధికారులు పూర్తి చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. ఆరు నెలలుగా మట్టిని తవ్వేసి సగం వరకు కంకర వేసి వెళ్లారు. ఆ కంకరపై నడవడానికి అవస్థలు పడుతున్నాం. ఉదయం, సాయంత్ర సమయాల్లో వాకింగ్ చేద్దామంటే కష్టంగా ఉంది. ద్విచక్ర వాహనాలు కూడా అదుపుతప్పుతున్నాయి. **– రాఘవయ్య, ఎస్‌బీఐ రిటైర్డ్ మేనేజర్**

సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం

కర్నూలు(న్యూసిటీ) : ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన సంచలనాత్మక తీర్పుపై రాయలసీమ మహిళా సంఘ్ జిల్లా అధ్యక్షురాలు జి.శకుంతల హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అశోక్‌నగర్‌లోని పంప్ హౌస్ దగ్గర ముస్లిం మహిళలతో ఆమె సమావేశం నిర్వహించారు. సుప్రీం కోర్టు తీర్పుతో ముస్లిం మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘ్, మహిళా న్యాయవాదులు మాధవి, రాజ్యలక్ష్మి, సువర్ణ కుమారి పాల్గొన్నారు.

వర్ల్‌పూల్ రిఫ్రిజిరేటర్ల ఆవిష్కరణ



కర్నూలు(టౌన్) :నూతన టెక్నాలజీతో తయారు చేసిన వర్ల్‌పూల్ రిఫ్రిజిరేటర్ల మోడళ్లను స్థానిక ఎగ్జిబిషన్ ఎదురుగా ఉన్న డి.బి ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లయెన్స్ షోరూమ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి.బి ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లయెన్స్ సంస్థ పార్ట్‌నర్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ జియోలైట్ టెక్నాలజీతో వర్ల్‌పూల్ రిఫ్రిజిరేటర్లను మార్కెట్‌లోకి విడుదల చేశామన్నారు. వర్ల్‌పూల్ ఏరియా మేనేజర్ రవితేజ మాట్లాడుతూ వినియోగదారులకు వర్లపూల్ కంపెనీ నాణ్యమైన సేవలు అందిస్తుందన్నారు.

మట్టి విగ్రహాలను పూజిద్దాం



పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

కర్నూలు(హాస్పిటల్)/న్యూసిటీ/ టౌన్/సిటీ : మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షుడు శివరాజ్ చెప్పారు. పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

- పాతబస్టాండ్ వద్ద శ్రీ వాసవి ఏజెన్సీస్, గోదావరి పాలిమర్స్ ఉత్పత్తిదారులు సంయుక్తంగా బుధవారం ఉచిత మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. మెషినరీ మర్చంట్స్ గౌరవ అధ్యక్షులు భాస్కర్‌బాబు, సంస్థ అధినేత శేషఫణి, డీలర్స్ రత్నప్రసాద్ పాల్గొన్నారు.
- పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు కొంకటి లక్ష్మీనారాయణ పాతబస్టాండ్‌లోని భద్రావతి భావనారాయణ స్వామి దేవాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.
- విద్యాస ంస్థల్లో

నగరంలోని స్థానిక న్యూక్రిష్ణానగర్‌లో ఉన్న కేశవరెడ్డి స్కూలులో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేశవరెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించాలన్నారు.

- రామచంద్రానగర్‌లోని శ్రీసాయికృష్ణ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ రోషిరెడ్డి, విద్యార్థులు మహలక్ష్మీనగర్‌లో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.
- నగర శివారులోని వెంకయ్యపల్లె దగ్గర ఉన్న జి.పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారుపై పోటీలు నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకే ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆ కాలేజీ చైర్మన్ జి.వి.ఎం మోహన్‌కుమార్ తెలిపారు.
- జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేశారు.వాటిని కళాశాల చైర్మన్ పి.సుబ్బారెడ్డి, సంచాలకులు డా.పి జయరామిరెడ్డి పరిశీలించి మాట్లాడారు.

ధైర్యశాలి.. ఆంధ్రకేసరి

- బ్రిటీష్‌వారిని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు
- టంగుటూరి జయంతి వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్యశాలి. బ్రిటీష్ వారిని గడగడలాడించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రకేసరి జయంత్రిని పురస్కరించుకొని బుధవారం స్థానిక కళావెంకట్రావ్ భవనంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో లక్ష్మిరెడ్డి మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమంలో సైమన్ గోబ్యాక్ అంటూ పోరాడే సమయంలో పోలీసులు తుపాకీతో అడ్డుకోగా కాల్చండి రా.. అంటూ గుండె చూపిన ధీరుడు ప్రకాశం పంతులు అని కొనియాడారు. ఆయన తొలి తెలుగు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ ఆకెపోగు వెంకటస్వామి, నగర అధ్యక్షుడు సర్దార్ బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, అశోక్‌రత్నం, ఖలీల్‌బాషా, ప్రధాన కార్యదర్శులు పెద్దారెడ్డి తిప్పన్న, ఆర్టీఐ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆదర్శనీయులు ప్రకాశం పంతులు

తెలుగు రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన టంగుటూరి ప్రకాశం పంతులును యువత ఆదర్శంగా తీసుకోవాలని పోస్టల్ సూపరింటెండెంట్ కె.వి.సుబ్బారావు తెలిపారు. తపాలాశాఖ, నగర బ్రాహ్మణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తెలుగుతల్లి విగ్రహం వద్ద టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.వి.సుబ్బారావు మాట్లాడుతూ సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో ఆయన తుపాకీ ఎక్కుపెట్టినా అదరకుండా పోరాడారన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రశేఖర కల్కూర, నగర బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యుడు వేణుగోపాల్‌శర్మ పాల్గొన్నారు.



ఎక్కడి చెత్త అక్కడే

బాలజీ నగర్ (కర్నూలు,టౌన్): నగరపాలక సంస్థ పరిధిలోని బాలాజీనగర్‌లో చెత్త సేకరణ అధ్వానంగా ఉంది. కాలనీలో తగినన్ని చెత్త కుండీలు లేక, చెత్తను సేకరించే మున్సిపల్ సిబ్బంది రాక ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. పద్ధతి ప్రకారం చెత్త సేకరణ కోసం ప్రతి రోజు మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి వెళ్లాలి. అయితే, వారు రాకపోవడంతో స్థానికులు ఇళ్లలోని చెత్తను రోడ్లమీద పడేస్తున్నారు. నగరపాలక అధికారులు స్పందించి చెత్త సేకరణ పనులు సక్రమంగా జరిగేలా చూడాలని స్థానికులు నూర్జహాన్,, నయోమి కోరుతున్నారు.

ఉత్సాహంగా..

కర్నూలు సిటీ: నన్నూరు దగ్గర ఉన్న నారాయణ బాలికల జూనియర్ కాలేజీలో బుధవారం వెల్‌కం పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సర విద్యార్థులకు సీనియర్లు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థినులు ఆట,పాటలతో అలరించారు. ఈ వేడుకలో నారాయణ విద్యా సంస్థల సీఈఓ లింగేశ్వరరెడ్డి, అసోసియేట్ డీన్ సూర్యకుమారి, ప్రిన్సిపాళ్లు సాంబ శివారెడ్డి, హవిలా తదితరులు పాల్గొన్నారు.





నృత్యం చేస్తున్న విద్యార్థినులు (ఇన్‌సెట్) విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న నారాయణ విద్యా సంస్థల సీఈఓ లింగేశ్వరరెడ్డి

ఆదమరిస్తే అంతే..

రాజీవ్‌నగర్ (కర్నూలు, న్యూసిటీ) : బళ్లారి చౌరస్తాకు సమీపంలోని రాజీవ్‌నగర్ పార్కు పక్కన మంచినీటి పైప్‌లైన్ వేసేందుకు నగరపాలక సంస్థ అధికారులు గుంతలు తవ్వించారు. దాదాపు 15 రోజులు అవుతున్నా పైపులైన్ అమర్చలేదు.. గుంత పూడ్చలేదు. దీంతో పార్కు పక్కనే ఉన్న శ్రీవిద్యా మందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎక్కడ అందులో పడుతారోనని స్థానికులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు.



ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?



1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.
The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.
Mrs. Reena and her mother-in-law both are Lawyers
Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ
ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ
iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.
iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.

25) 4; $V > W \geq X > Z$. Hence, $V > Z$

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగు తుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశ లకూ చెదురుతుంది. ఇలా పరిసరాల లోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తు వు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయా ణించినా లక్ష యేళ్ల పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



మల్లన్న హుండీ ఆదాయం రూ.2.38 కోట్లు



నగదును లెక్కిస్తున్న దేవస్థానం సిబ్బంది

శ్రీశైలం: భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల ఉభయ ఆలయాల హుండీల్లో భక్తులు వేసిన కానుకలను లెక్కించగా రూ.2,38,26,311లు వచ్చినట్లు ఈఓ నారాయణభరత్‌గుప్త తెలిపారు. బుధవారం స్వామి అమ్మవార్ల కల్యాణ మండపంలో అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, భక్తులు, స్థానికులు లెక్కింపులో పాల్గొన్నారు. హుండీలలోని నగదుతో పాటు 138 గ్రాముల బంగారం, 7 కేజీల750 గ్రాముల వెండి లభించిందని ఈఓ చెప్పారు. 471యు.యస్ డాలర్లు, 720 మలేషియా రింగిట్స్, 20 ఇంగ్లాండ్ ఫౌండ్స్, 100 సింగపూర్ డాలర్లు, 2852 సౌదిరియాల్స్ తదితర విదేశీ కరెన్సీ కూడా హుండీల ద్వారా ఆదాయంగా లభించిందన్నారు. ఈ మొత్తం 27 రోజులకు స్వామిఅమ్మవార్లకు వచ్చిన ఆదాయంగా ఈఓ పేర్కొన్నారు.

పెరిగిన శ్రీశైలం డ్యాం నీటి మట్టం

శ్రీశైలంప్రాజెక్ట్: సెల్ఫ్‌క్యాచ్‌మెంట్ ఏరియాల్లో కురుస్తున్న స్వల్ప వర్షాల వలన డ్యాం నీటి మట్టం 3 పాయింట్లు పెరిగింది. మంగళవారం సాయంత్రానికి 782 అడుగులు ఉన్న నీటి మట్టం బుధవారం సాయంత్రానికి 782.30 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం జలాశయంలో 21.2582 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పగటి పూట ఉష్ణోగ్రతలు గరిష్టంగా 31 డిగ్రీలకు చేరుకోవడంతో జలాశయంలో 42 క్యూసెక్కుల నీరు ఆవిరైనట్లు గేసింగ్ సిబ్బంది తెలిపారు.

జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయం

– డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి



పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న డీఎస్‌డీఓ

కర్నూలు(టౌన్): సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి బంగారు, కాంస్య పతకాలు సాధించడం అభినందనీయమని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో మినీ, సబ్ జూనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులకు పూలమాలలు వేసి పతకాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ స్థాయి మినీ సబ్ జూనియర్ బాలబాలికల ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు చెందిన ఏడుగురు బంగారు పతకాలు, ఇద్దరు కాంస్య పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. ఇటీవల జిల్లాలో సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో రాణించడం హర్షించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో క్రీడాకారులు మరింత కృషి చేసి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం అధ్యక్షులు ఎస్.వి.గంగాధర్‌గౌడ్, సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి టి.గంగాధర్, కోచ్ విజయ్, సీనియర్ క్రీడాకారులు జావిద్, రవి, డేవిడ్ పాల్గొన్నారు.

27న ఓపెన్ చెస్ టోర్నీ

కర్నూలు(టౌన్): జిల్లా చదరంగం ఆధ్వర్యంలో ఈనెల 27న స్థానిక కిడ్స్ వరల్డ్ చెస్ అకాడమీలో ప్రైజ్ మనీ ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ సంఘం అడ్‌హాక్ కమిటీ చైర్మన్ సత్యానారాయణ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.1000, ద్వితీయ బహుమతి రూ.600, తృతీయ బహుమతి రూ.500 ప్రకారం విజేతలకు అందజేస్తామన్నారు. టోర్నమెంటులో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట చెస్ బోర్డు తెచ్చుకోవాలని తెలిపారు.

పిల్లలు, పేదలకు ఉచిత న్యాయ సహాయం



మాట్లాడుతున్న జడ్జి సోమశేఖర్

కర్నూలు(హాస్పిటల్): చిన్నపిల్లలు, పేదలు, పేద మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి సోమశేఖర్ చెప్పారు. బుధవారం స్థానిక కుటుంబ సంక్షేమ శాఖ ప్రాంతీయ శిక్షణా కేంద్రం(ఫిమేల్)లో జిల్లా స్థాయి నేస్తం పాజిటివ్ నెట్‌వర్క్‌లోని విహాన్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ కార్యక్రమం ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్ బాధిత చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. జడ్జి మాట్లాడుతూ చిన్నపిల్లలు, మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను వివరించారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ పీడీ జుబేదా బేగం మాట్లాడుతూ హెచ్ఐవీ బాధితులు ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలను వివరించారు. అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ దేవసాగర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి ఎల్. అలిహైదర్, నేస్తం నెట్‌వర్క్ అధ్యక్షురాలు బి. సుధారాణి పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు విద్యాసంస్థల బంద్

కర్నూలు సిటీ: ఆంధ్రప్రదేశ్ అన్–ఎయిడెడ్ స్కూళ్ల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడి చేసిన విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయాలని కోరుతూ అసోసియేషన్ నాయకులు గురువారం ప్రైవేటు విద్యాసంస్థల రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. ప్రైవేటు విద్యాసంస్థలకు రక్షణ కల్పించాలని, ఇందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేయనున్నట్లు నాయకులు పేర్కొంటున్నారు. బంద్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని వారు కోరారు.

ఆస్పత్రిలోనే శ్రీనివాసరెడ్డి..

విద్యార్థిని మృతదేహాన్ని పరిశీలించడానికి వెళ్లిన సందర్భంలో విద్యార్థుల దాడిలో గాయపడిన ఆంధ్రప్రదేశ్ అన్–ఎయిడెడ్ స్కూళ్ల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఓటెత్తిన చైతన్యం

ప్రజాస్వామ్యం పరిఢవిల్లేలా నంద్యాల నియోజకవర్గ ప్రజలు ఓటెత్తారు. మహిళా లోకం తరలివచ్చింది.. చంకన చంటి బిడ్డతో కొందరు, పిల్లాపాపలతో మరికొందరు, మేము సైతం అంటూ ఊతకర్ర ఆసరాగా వృద్ధులు.. తొలి అవకాశమంటూ నవ ఓటర్లు.. బాధ్యతగా యువత.. ఉద్యోగులు ఈవీఎం మీట నొక్కారు. దశాబ్ద కాలంలో ఓట్ల శాతం ఇంతగా ఎన్నడూ నమోదు కానీ విధంగా ఓటేశారు. నంద్యాల ఉపఎన్నిక పోలింగ్ బుధవారం రికార్డును సృష్టించింది. ఉదయాన్నే పోలింగ్ ప్రారంభమవగా.. ఓటేసేందుకు ప్రజలు బారులుదీరారు. సాయంత్రం వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. భారీ బందోబస్తు మధ్య, కట్టుదిట్టమైన నిఘా నీడలో పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ, టీడీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికలో ఓటరు ఇచ్చిన ప్రజా తీర్పు ఈవీఎంల్లో నిక్షిప్తమైంది.

– నంద్యాల


నిఘా నీడలో.. నంద్యాల టౌన్ హాల్ వద్ద భద్రతా బలగాలు


చంటి బిడ్డలతో.. వైఎస్‌నగర్‌లో ఓటేసేందుకు వస్తున్న మహిళలు


నంద్యాల టౌన్‌హాల్‌లో బారులుదీరిన ఓటర్లు




నంద్యాలలో ఓటు హక్కును వినియోగించుకున్న శిల్పా మోహన్‌రెడ్డి కుమారుడు శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, కోడలు నాగినిరెడ్డి


ఓటెత్తారు.. నంద్యాలలో బారులుదీరిన ఓటర్లు


పర్యవేక్షణ.. నంద్యాలలో ఎస్పీ గోపినాథ్‌జట్టి


పసురపాడులో చంటిబిడ్డలతో మహిళలు


సేవ.. వృద్ధురాలికి సాయం చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్


మొదటిసారిగా..




మీ ఓటు ఎంతో అమూల్యం.. నంద్యాలలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వృద్ధులు


ఓటు వజ్రాయుధం.. ఓటరు కార్డు చూపుతున్న మహిళలు




తీర్పు ఇవ్వడానికి.. చాపిరేవులలో ఓటేసేందుకు వెళ్తున్న మహిళలు


వైఎస్‌ఆర్ నగర్‌లో పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న ముస్లిం మహిళలు


నందమూరినగర్‌లో..


నంద్యాల ఎస్పీజీ గ్రౌండ్‌లో..


బందోబస్తు.. దీబగుంట్ల పోలింగ్ కేంద్రం వద్ద ఎస్పీ ఏసుబాబు


కాసేపు కూర్చుందాం.. దీబగుంట్లలో పోలింగ్ ఆలస్యం కావడంతో కూర్చున్న మహిళలు




చాపిరేవులలో గుర్తింపు కార్డులు చూపుతున్న మహిళలు


చైతన్యం.. బారులుదీరిన ఓటర్లు


ఓటేసి వస్తున్న దివ్యాంగులు


చిన్నారితో మహిళ..


అనధికారిక కర్ఫ్యూ.. నంద్యాల పట్టణంలో మూతపడిన దుకాణాలు